ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXIV/24/2023

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 25.03.2023 (శనివారం) నుండి 29.03.2023 (బుధవారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 31 నుండి 36 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 17 నుండి 26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 33 నుండి 39 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19 నుండి 26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

హెచ్చరిక

రాబోవు రెండు రోజులలో రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు గంటకు (30-40) కి.మీ. వేగంతో మరియు వడగళ్ళతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**ముందస్తు వడగళ్ళ వాన సూచనలకు రైతులు పాటించ వలసిన యాజమాన్య పద్దతులు**

- **రాష్ట్రంలో అక్కడక్కడ వివిధ జిల్లాలలో వడగళ్ళ వర్షాలు కురిసే సూచనలున్నందున అధిక వర్షపు నీరు బయటికి పోవడానికి ఆరుతడి మరియు కూరగాయ పండించే పొలంలో మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోవాలి.**
- **భారీ వర్షాలు కురిసే సూచనలున్నందున అధిక వర్షపు నీరు బయటికి పోవడానికి ఆరుతడి మరియు కూరగాయ పండించే పొలంలో మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోవాలి.**
- **కోసిన పంటలను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను. మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.**
- **కోతకు సిద్దంగా ఉన్న మొక్కజొన్న మరియు కూరగాయ పంటలను కోసుకోవాలి.**
- **కోతకు సిద్దంగా ఉన్న మొక్కజొన్న పంటను వెంటనే కోసుకోవాలి.**
- **చీడపీడలు, తెగుళ్ళు ఉధృతి అధికంగా కాకుండా ఉండుటకు సరైన సమయంలో నివారణ చర్యలు చేపట్టాలి.**

## వడగళ్ళ వాన పడిన ప్రాంతపు రైతులు పాటించ వలసిన యాజమాన్య పద్ధతులు

- నేల ద్వారా వ్యాపించే తెగుళ్ళను నివారించుటకు నేల బాగా తడిచే విధంగా 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.
- అధిక వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలంనుండి నీటిని తీసివేసిన తరువాత పంట త్వరగా కోలుకోనుటకు 2% యూరియా లేదా 1% పొటాషియం నైట్రేట్ ద్రావణంను పంటపై పిచికారి చేయాలి.
- వర్షాలు తగ్గిన తరువాత పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా వేసుకోవాలి.
- అధిక వర్షాల వలన శాకీయ దశలో ఉన్న కూరగాయ పంటలలో నష్టం ఎకువగా సంభవించినట్లయితే తిరిగి మొక్కలను నాటుకోవాలి.
- పడిపోయిన మొక్కజొన్న పచ్చి కంకి దశలో ఉనట్లయితే కంకులను కోసి పచ్చి కంకులుగా మార్కెట్లో అమ్ముకోవాలి.
- కోత దశలో ఉన్న మొక్కజొన్న కంకులు మొక్కపైనే ఉంచి కంకి చుట్టూ ఉన్న రేకులను తెరిచి ఉంచి కంకికి ఎండ తగిలేటట్లు చేసినట్లయిన బూజు రాకుండా ఉంటుంది.
- వరి పంట పెన్ను దశ నుండి గింజ పాలు పోసుకొనే దశలో ఉన్నది. అధిక వర్షాలు కురిసిన ప్రాంతాలలో అగ్గి తెగులు మరియు గింజమచ్చ తెగులు ఆశించే అవకాశం కలదు. కావున తెగుళ్ళ ఉధృతి గమనించినట్లయితే 1 మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 0.4 గ్రా. టేబుకొనజోల్ + ట్రిఫ్లాక్సిస్ట్రోబిన్ లేదా 2.5 గ్రా. ట్రైసైక్లాజోల్ + మాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నువ్వుల పంటలో నానుడి కుళ్ళు తెగులు నివారణకు, 3 గ్రా. మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నువ్వుల పంటలో ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే 2.5 గ్రా. మాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మామిడి తోటలో పడిపోయిన కాయలను సేకరించి మంచిగా ఉన్న కాయలను మార్కెట్ కు తరలించాలి. పగిలి పోయిన కాయలను అలాగే తోటలో వదిలేసినట్లయితే తెగుళ్ళు ఆశించే అవకాశం ఉన్నది.
- మామిడిలో కాయమచ్చ తెగులు గమనించినట్లయితే 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## వరి

- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివసించి వరి పంటను ఆశించును.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో అగ్గి తెగులు గమనించడమైనది. తెగులు గమనించినచో నివారణకు 0.6 గ్రా. ట్రైసైక్లాజోల్ లేదా 1.5 మి.లీ. ఐసోప్రొథైయోలిన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో పాము పొడతెగులు గమనించడమైనది. నివారణకు 2 మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 0.4 గ్రా. టెబుకోనజోల్ + ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 75 డబ్ల్యు జి మందును లీటరు నీటికి కలిపి కాండం మొదలు తడిచేలా పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- మోకాలి ఎత్తు దశలో ఉన్న మొక్కజొన్న పంట, అధిక వర్షాల వలన నష్ట పోకుండా పైపాటుగా 40 కిలోల యూరియా మరియు 25కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎకరా పొలానికి వర్షాలు ఆగిన తరువాత వేసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మొక్కజోన్నలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేటట్లు పిచికారి చేయాలి.

## వేరుశనగ

- వేరుశనగలో కాండం కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 2.5 గ్రా. కార్బండజిమ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

### రబీ ఆముదము

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ఆముదములో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు 0.2 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 1 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

### పెసర మరియు మినుములు

- పంట 35 రోజుల దశలో ఉన్నప్పుడు వేపసంబందిత మందులు (వేపనూనె, వేప గింజల కషాయం) పిచికారి చేసినట్లయితే రెక్కల పురుగులు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చు.
- మినుములో తామరపురుగు నివారణకు 1 గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 2 మి.లీ. డైమిథోయేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కాయ తొలిచే పురుగు ఉదృతి ఎక్కువగా ఉన్నట్లయితే 0.2 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### నువ్వులు

- నువ్వుల పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు, 1 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### టమాట

- టమాటలో పొగాకు లద్దెపురుగు, శనగ పచ్చ పురుగు మరియు సూది పురుగుల ఉదృతిని గమనించడానికి ఎకరాకు 10 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చుకోవాలి. అజాడిరక్టిన్ (వేపనూనె) 10000 పి.పి.ఎం 2-3 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి. ఈ పురుగుల ఉదృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### మిరప

- మిరపలో తామర పురుగులు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రా. థయోమిథాక్సిం లేదా 1 గ్రా. డైఫెన్ థయురాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో నల్లతామర పురుగులు (త్రిప్స్ పర్విస్పైనస్) మరియు తెల్లదోమ నివారణకు, నీలం రంగు మరియు పసుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి 30-35 చొప్పున అమర్చుకోవాలి. ఒకటి లేదా రెండు సార్లు సాళ్ళ మధ్యలో అంతరకృషి చేసుకోవాలి.

- మిరపలో కాయకుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వంగ**

- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్.

**ఉల్లి**

- తామరపురుగులు మరియు నీలి ఆకుమచ్చ తెగులు రాకుండా 2 మి.లీ. ఫిప్రోనిల్ + 2.5 గ్రా. మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి 8-10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

**మామిడి**

- పూతదశలో ఉన్న మామిడి తోటలో చీడపీడలు మరియు తెగుళ్ళ నివారణకు పురుగు మందులను ఉదయం 11 గంటల తరువాత మాత్రమే పిచికారి చేయాలి, అందువలన పరాగ సంపర్కమునకు ఇబ్బంది కలుగకుండా కాయలు ఏర్పడును.
- పిందె దశలో ఉన్న మామిడి తోటలకు నేల స్వభావం బట్టి నీరు తడులు ఇవ్వాలి.
- మామిడిలో పండు ఈగ నివారణకు పిందె దశ నుండే పండు ఈగ ఆకర్షక బుట్టలు (డార్స్ ల్యూర్) ఎకరానికి 10-20 చొప్పున అమర్చుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో తేనెమంచు పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు పూమొగ్గ దశలో 2 మి.లీ డైమిథోయేట్ లేదా 0.3 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.3 గ్రా. థయోమిథక్సిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో టెంకపురుగు పిందె దశ నుండి కాయ పెరిగే దశ వరకు ఆశించే అవకాశం ఉన్నది. నివారణకు, 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ మరియు 0.4 మి.లీ. ప్లానోఫిక్స్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత చల్లని రాత్రులు మరియు వేడి పగటి వాతావరణలో మామిడిలో బూడిద తెగులు ఆశించడం కలదు. నివారణకు 1 మి.లీ. డైనోక్యాప్ మరియు 0.4 మి.లీ. ప్లానోఫిక్స్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో పక్షికన్ను తెగులు ఆశించుటకు అనుకూలం. గమనించినట్లయితే నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ మరియు 0.4 మి.లీ. ప్లానోఫిక్స్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మందుల పిచికారికి పవర్ స్ప్రేయర్ వాడినట్లయితే మందుల మోతాదు రెట్టింపు చేసి నీటి పరిమాణమును సగానికి తగ్గించి పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో చిటుకు మరియు PPR
  - ఆవులు మరియు గేదెలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY


**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**



**Bulletin No. XXXIV/24/2023**


## WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

**FROM DATE: 25.03.2023(Saturday) TO 29.03.2023 (Wednesday)**

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between $31^0$C to $36^0$C and $17^0$C to $26^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains very likely to occur at isolated places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between $33^0$C to $39^0$C and $19^0$C to $26^0$C respectively.

## Warnings

Thunderstorm accompanied with Lightning, Gusty winds (30-40 kmph) and HAILSTORM very likely to occur at isolated places in the Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jagtiyal, Rajanna Sirsilla, Karimnagar, Peddapalli districts of Telangana during next two days.

# Weather based Agromet Advisories

## Pre Hailstorm Management Strategies

- In view of the hailstorm forecast, farmers are advised not to stand under the trees and don't allow the Cattle / Goats / Sheeps to take shelter under trees.
- Provide drainage channels to remove excess water.
- Transport the harvested produce to the safe places or cover with tarpaulins.
- In view of the rainfall forecast postpone the irrigation to the ID crops.
- Harvest the matured grain Maize and Vegetables.
- Take up timely control measures against the outbreak of pest and diseases.

## Post Hailstorm Management Strategies.

- Spray and also drench with Copper-Oxy-Chloride @ 3g/l to protect the crop from soil borne diseases
- Immediately after draining out excess water from the field spray 2% Urea or 1% KNO3 or 1% any other specialty fertilizers to recoup the crop from excess soil moisture stress.
- After cessation of the rains, apply booster dose of nitrogen (20 kg urea per acre)
- If the crop is at vegetative stage and damage is severe advised to go for replanting of vegetables.
- If maize crop is damaged at cob development stage, advised to harvest the cobs as green ears and sell it in the market.
- If maize crop is at grain hardening physiological maturity stage, advised to open the cob sheath to expose the grains to the sun and to prevent the fungal growth.
- Rice crop is at flowering to milky stage. After receipt of heavy rains, there is a possibility of incidence of neck blast and grain discoloration. Monitor the crop if incidence is noticed spray Propiconazole @ 1 ml or Tebuconazole + Trifloxystrobin @ 0.4 g or Tricyclazole + Mancozeb @ 2.5g per liter of water.
- Incidence of damping off is noticed in Sesamum. To control, spray Mancozeb @ 3 g per liter of water.

- If incidence of leaf spot disease noticed in Sesamum. To control, spray Mancozeb @ 2.5 g per liter of water.
- Collect the fallen fruits and transport to the market or process them into a value added products. Otherwise diseases may spread due to rottening of the fallen fruits.
- If incidence of leaf spots on fruits is noticed in mango. To control spray Carbendazim @ 1 g per liter of water.

**Rice**

- Farmers are advised to keep the paddy field bunds clean, in order to avoid Stem Borer and Blast disease during the crop season as the weeds act as alternate hosts.
- Farmers are advised to spray Chlorantriniliprole @ 0.3 ml or Tetraniliprole @ 0.5 ml per liter of water at booting stage, those who are already applied Carbofuran 3G granules @ 10 kg per acre at tiller initiation to maximum tillering stage.
- Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice. Monitor the incidence of the disease and if noticed, spray Tricyclazole @ 0.6 g or Isoprothiolane @ 1.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water.
- In some of the places, prevailing weather conditions are congenial for the incidence of Sheath Blight in rice. To control, spray Hexaconazole @ 2 ml or Propiconazole @ 1 ml or Tebuconazole + Trifloxystrobin 75 WG @ 0.4g per liter of water.

**Maize**

- If crop is at knee high stage, apply booster dose of fertilizers of 40 kg Urea and 25kg MOP per acre to recoup the affected crop due to heavy rains.
- Prevailing weather conditions are congenial for the incidence of Stalk Rot in Maize. To control soil drench with Carbendazim @ 1 g or Copper-Oxy-Chloride @ 3 g per liter of water.

**Groundnut**

- Incidence of Stem Rot is noticed in groundnut. To control, spray Carbendazim + Mancozeb @ 2.5 g per liter of water.
- Incidence of Tikka Leafspot is noticed in groundnut. To control, spray Tebuconazole @ 1.0 ml or Chlorthalonil @ 2.0 g per liter of water.

**Rabi Castor**

- Prevailing weather conditions are congenial for the incidence of Spodoptera in Rabi Castor. To control, spray Flubendiamide @ 0.2 ml or Novaluron @ 1 ml or Profenophos @ 2 ml per liter of water.

**Greengram and Blackgram**

- Spray Neem based chemicals at 35 DAS to repel the moths.
- Incidence of thrips is noticed in Blackgram. To control, spray Acephate @ 1 g or Fipronil @ 1 ml or Dimethoate @ 2 ml per liter of water.
- If incidence of Borers is noticed, spray Flubendiamide @ 0.2 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.

**Sesamum**

- Incidence of sucking pest is noticed in Sesamum. To control, spray Acephate @ 1 g per liter of water.

**Tomato**

- Arrange 10 pheromone traps per acre to monitor the incidence of Spodoptera, Helicoverpa and Pin Worm. As a preventive measure during initial stage spray Azadirachtin 10000 PPM @ 3 ml per liter of water. If incidence is more spray Novaluron @ 1.5 ml or Emamectin Benzoate @ 0.4g or Flubendiamide @ 0.25 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.

**Chilli**

- Prevailing weather conditions are congenial for the incidence of Thrips in Chillies. To control, spray Acephate @ 1.5g or Fipronil @ 2 ml or Thiamethoxam @ 0.3g or Diafenthiuron @ 1 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Black Thrips and White Fly in Chillies. Install 30-35 blue and yellow colored sticky traps per acre to capture these insects.
- Prevailing weather conditions are congenial for the incidence of Fruit Rot in Chillies. To control spray Copper-Oxy-Chloride @ 3 g or Mancozeb @ 2.5g or Propiconazole @ 1 ml per liter of water.

**Brinjal**

- To control shoot and fruit borer install 10-15 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water. Pinching of shoot tips is also advised. If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

**Onion**

- To avoid the incidence of Thrips and Purple Blotch spray Fipronil @ 2 ml + Mancozeb @ 2.5g per liter of water twice at 8-10 days interval.

**Mango**

- To control pest and diseases in Mango orchards at flowering stage spray pesticides only after 11.00 am. Hence, spraying will not affect pollination and fruit set.
- Prevailing weather conditions are congenial for the incidence of Thrips in Mango. To control, spray Fipronil @ 2 ml or Acephate @ 1.5 g per liter of water.
- Irrigate the orchards during fruit set and development stage as per soil condition.
- To control fruit fly in mango, install and erect 10-20 pheromone traps per acre at marble size fruit development stage.
- Prevailing weather conditions are congenial for incidence of Hopper in Mango. To control, spray Dimethoate @ 2 ml or Imidacloprid @ 0.3 ml or Thiomethoxim @0.3 g. at flower bud initiation stage.

- Prevailing weather conditions are congenial for the incidence of Nut Weevil in Mango which is at flowering and fruit set stage. To control, spray Monocrotophos @ 1.6 ml and Planofix @ 0.4 ml per liter of water.
- Prevailing low night temperatures and high day temperatures are congenial for the incidence of Powdery Mildew in Mango. To control, spray Dinocap @ 1ml and Planofix @ 0.4 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Anthracnose in Mango. To control, spray Carbendazim @ 1 g and Planofix @ 0.4 ml per liter of water.
- If power sprayers are used for spraying of pesticides double the dose of the pesticides and reduce the water quantity by 50%.

**Livestock**

- Prevailing weather conditions are congenial for the occurrence of
    - Ranikhet disease in poultry, ET and PPR in Sheep
    - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals
    - Deworming in Sheep

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**